కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని అశక్తులను అణగద్రొక్కి మేదడుకు, ఆయువుకు లక్ష ఉత్తేజాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్.
18/1, & 19, లోయర్ చిత్‌పూర్ రోడ్డు, కలకత్తా - 1.

Regd. No. M. 1118

సంపుటం 46· సంచిక 48

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

J20668

RESEARCH CHEMICAL LABORATORIES · MADRAS-4 · BANGALORE-3
ఐరిస్ సిరాలు ఫౌన్‌టెన్ కలములకు చాల మంచివి.
రిసర్చి కెమికల్ లేబరేటరీస్, మద్రాసు-4, బెంగుళూరు-3.

బుధవారం 20-5-1959 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 న॥ పై॥

ఆంధ్రకు రు275 కోట్లతో తృతీయప్రణాళిక: పరిశ్రమలకుప్రాధాన్యం

కాల్వనీటి తగాదా:

బ్యాంక్ ప్రతిపాదనలకు పాకిస్తాన్ ఆమోదం

2 నెలల్లో త్రైపక్ష సమావేశం జరుపదలచినట్లు బ్లాక్ ప్రకటన

కరాచీ, మే 18: పంజాబు నదీజలాల తగాదా విషయంలో భారతదేశం, పాకిస్తాన్‌లమధ్య వుండుకున్న తగాదాను ప్రపంచబ్యాంకు కొత్త ప్రతిపాదనల ప్రకారం పరిష్కారం చేసుకోడానికి తనకు ఏవిధమైన అభ్యంతరమూ లేనట్లు పాకిస్తాన్ నేడు ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు శ్రీ యూజిన్ బ్లాక్‌కు తెలియజేసింది.

ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ బ్లాక్, పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్‌ల మధ్య జరిగిన ఆఖరి సమావేశం అనంతరం పాక్ ప్రభుత్వం తన యీ అభిప్రాయాన్ని బ్యాంకు అధికారులకు తెలియపరిచింది.

ఇప్పటికి 8 రోజులుగా పంజాబు నదుల నీటిపంపిణీ వ్యవహారాన్ని గురించి ప్రపంచ బ్యాంకు కొత్త ప్రతిపాదనల ఆధారంగా ఇక్కడ మంతనాలు జరుగుతున్నాయి. ఇవి నేటితో ముగిసాయి. ముగిసిన అనంతరం శ్రీ బ్లాక్ ఒక ప్రకటన చేస్తూ ఇల్లా అన్నారు:

"ఇప్పుడు నేను యీ రెండుదేశాల ప్రభుత్వాలను (భారతదేశం, పాకిస్తాన్‌ల ప్రభుత్వాలను) వచ్చి నన్ను కలుసుకోవలసిందిగా ఆహ్వానించవచ్చు; వచ్చి నన్ను, బ్యాంకు ఉద్యోగులను కలుసుకొని యీ వ్యవహారాన్ని గురించి అంతర్జాతీయమైన ఒప్పందాన్ని కుదుర్చుకోవలసిందిగా ఆహ్వానించవచ్చు; బహుశా ఇంకో రెండు నెలల్లో ఇటువంటి సమావేశం జరుగుతుంది. ఈలోగా నేను మిత్రదేశాలతో ప్రపంచ బ్యాంకు యీ పథకాన్ని అమలుజరపడానికి కావలసిన ధనసహాయాదికోలను గురించి మంతనాలు సాగిస్తా."

ఈ నీటికాల్వల వ్యవహారాన్ని గూర్చి జరిగిన సమావేశంలో శ్రీ బ్లాక్, జనరల్ అయూబ్ ఖాన్, ఇంకా ఇతర పాకిస్తాన్ ఉద్యోగులు, ప్రపంచబ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు. ఆతర్వాతి పాకిస్తాన్ ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తూ, ఈ ప్రాజెక్టును అమలు జరుపుకోడానికి బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాలు సహాయం చేయగలవన్న ఆశను వ్యక్తం చేసింది.

ప్రధాన సూత్రాలపై ఒప్పందం

ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ బ్లాక్ వేరొక ప్రకటనచేస్తూ "ఈ సమావేశాల మూలంగా ఎంతో మంచిపని జరిగింది. ఈ వ్యవహారం పరిష్కారం అయ్యేముందు, ఏయే ప్రధాన సూత్రాలనుగురించి ఒప్పందం కుదరాలో అటువంటి సూత్రాలనుగురించి భారతదేశం, పాకిస్తాన్‌లమధ్య ఒప్పందం కుదిరేటట్లు చేయగలనాను"అని చెప్పుకున్నారు.

ప్రపంచబ్యాంకు పథకం ప్రకారం పాకిస్తాన్ నిర్మించు కోవలసివున్న ప్రాజెక్టులు, ఖర్చుతోకూడిన వేఱయినా పాటిని కట్టుకుంటే, ఇంకోకనీటిపల్ల ప్రమాదం లేనివిధంగా అన్నిఏర్పాట్లు చేసుకు నేవీలు ఇంగులో వున్నదిని పాక్ ప్రభుత్వం భావిస్తోంది.

ఈ వ్యవహారాన్ని గురించి జరిగిన మంతనాలలో పాకిస్తాన్ తరపున ప్రముఖపాత్ర నిర్వహించిన అతిను శ్రీ జి. మొయినుద్దీన్ ఆయన ఇల్లా అంటున్నారు: ఇప్పుడు ఈ కొత్త పథకం జయప్రదం కావాలంటే, భారతదేశం 1962 తర్వాతి గూడా పాకిస్తాన్‌కు నీళ్ళు సరఫరా చేయవలసి వుంటుంది."

మార్చిలో జననమరణాలు

న్యూఢిల్లీ, మే 17: ఈ సంవత్సరం మార్చిలో 30 వేలు అంతకు మించిన జనాభాగల పట్నాల్లో జననమరణాలు, వెయ్యిమంది జనాభాకు వరుసగా 27, 11 అని అధికారులు నేడొక ప్రకటన చేశారు. ఫిబ్రవరిలో ఇవి 25, 10 అని యీ ప్రకటనలో వుంది.

వరంగల్లు ఇంజినీరింగ్ కళాశాల

జూలై 15 న ప్రారంభోత్సవం

వరంగల్లు, మే 19: కేంద్ర ప్రభుత్వము ఇక్కడ ఏర్పాటుచేస్తున్న ఇంజనీరింగ్ కాలేజీకి కేంద్రప్రభుత్వ శాస్త్ర పరిశోధనలూ, సాంస్కృతిక వ్యవహారాలశాఖమంత్రి శ్రీ హుమయూన్ జూలై 15న ప్రారంభోత్సవం చేస్తారు.

రెండవ పంచవర్షప్రణాళిక కాలంలో దేశంలో యేర్పాటవుతున్న ఎనిమిది ఇంజనీరింగ్ కాలేజీలలో వరంగల్లు ఇంజనీరింగ్ కాలేజీ ఒకటి. ఈ కాలేజీ శాశ్వత భవనాలకు ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ జూలై 30 న శంకుస్థాపనచేస్తారు. ఆ నాటి సభకు లోక్‌సభ సభాపతి శ్రీ ఎమ్. అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షత వహిస్తారు.

బొంబాయి బాలలకు సెలవుల సెలవులు

బాలలు సంక్షేమసంఘంచే ఉచిత సదుపాయం

బొంబాయి మే 18: పన్నెండు పద్దెనిమిదేండ్ల బడిపిల్లలు రెండు మూడువారాలపాటు సెలవు సెలవులలో హాయిగా గడపటానికి చక్కని అవకాశం బొంబాయి రాష్ట్రంలో కలగబోతున్నది.

ఈ రాష్ట్ర బాలసంక్షేమ సంఘం, యితర సంక్షేమసంఘాలతోడ్పాటుతో ఇటువంటి సెలవు సెలవులను ఏర్పాటు చేస్తున్నది.

వచ్చేదసరా సెలవులలో తొలిసారి బడిపిల్లలను ఈ సెలవులకు తీసుకు వెడతారని తెలుస్తోంది.

సాలుకు రూ 2400/లకు మించని ఆదాయం గల వారి పిల్లలందరికి ఈ ఉచిత సదుపాయం వుంటుంది. ఈపిల్లలు ఆ సెలవులకు వెళ్ళి రావటానికి అయే ప్రయాణ ఖర్చులు అక్కడవుంచగా భోజన నివాసాలకు అయే ఖర్చులు ఆయా సంఘాలు భరిస్తాయి. పిల్లలు ఏమైనా కొనుక్కోవటం మొదలైన వాటికి కావలసింది వాళ్ళు చదువుకొనే పాఠశాలలు ఇస్తాయి:

అణ్వస్త్ర పరీక్షల నిషేధం

పాశ్చాత్యుల ధోరణి

జెనీవా, మే 18: "అంతరిక్షంలో అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి సంబంధించి శాస్త్రజ్ఞులు చర్చలు జరపడానికి కృష్చేవ్ సమ్మతించారు కాని ఇంతమాత్రంతో సరిపోదు అని బ్రిటన్ అమెరికాలు, సోవియట్ రష్యాకు తెలియజేసినట్లు విశ్వసనీయవర్గం ద్వారా ఇవాళ తెలిసింది.

భూగర్భంలో జరిపే అణ్వస్త్ర పరీక్షలను కనిపెట్టే సమస్య కూడా ప్రతీకూలం చర్చించాల్సి ఉంటుంది, లేనిచో కేవలం అంతరిక్షంలో పరీక్షలను గురించి చర్చించాలని అనడంలో అర్థం లేదు అని పశ్చిమ రాజ్యాలు రష్యాకు స్పష్టం చేశాయట.

వరంగల్లు ఇంజినీరింగ్ కళాశాల

జూలై 15 న ప్రారంభోత్సవం

వరంగల్లు, మే 19: కేంద్ర ప్రభుత్వము ఇక్కడ ఏర్పాటుచేస్తున్న ఇంజనీరింగ్ కాలేజీకి కేంద్రప్రభుత్వ శాస్త్ర పరిశోధనలూ, సాంస్కృతిక వ్యవహారాలశాఖమంత్రి శ్రీ హుమయూన్ జూలై 15న ప్రారంభోత్సవం చేస్తారు.

రెండవ పంచవర్షప్రణాళిక కాలంలో దేశంలో యేర్పాటవుతున్న ఎనిమిది ఇంజనీరింగ్ కాలేజీలలో వరంగల్లు ఇంజనీరింగ్ కాలేజీ ఒకటి. ఈ కాలేజీ శాశ్వత భవనాలకు ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ జూలై 30 న శంకుస్థాపనచేస్తారు. ఆ నాటి సభకు లోక్‌సభ సభాపతి శ్రీ ఎమ్. అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షత వహిస్తారు.

మాజీ హైదరాబాదు ప్రభుత్వ ఉద్యోగులు

ఖాళీగావున్నవారి జాబితా తయారీ

హైదరాబాదు, మే 18: ఉద్యోగం నుండి తగ్గించబడిన పూర్వపు హైదరాబాదు ప్రభుత్వ నాన్‌గజెటెడ్ ఉద్యోగులు, సైనికసిబ్బంది జాబితాను తయారుచేయించాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసుకమిషన్ ఉద్దేశిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఖాళీలు వచ్చినప్పుడు వారియోగ్యతలకు తగిన ఉద్యోగం చూపించే ఉద్దేశ్యంతో పబ్లిక్ సర్వీసు కమిషన్ వారు ఈ జాబితాలను తయారుచేయదలచారు.

కేలప్పన్ నిరాహారదీక్ష

కాలికట్, మే 18: కేరళ సర్వోదయనాయకుడు శ్రీ కె. కేలప్పన్ 'ఆత్మశుద్ధికోసం తిరునవాయి వద్ద రెండువారాల నిరాహారదీక్షకు ఉపక్రమించారు.

రాష్ట్రంలో ప్రతిసందర్భంలోను దౌర్జన్యస్థితి పెచ్చుపెరుగుతుండటాన్ని గమనించే యీ దీక్షకు పూనుకోవాలని శ్రీ కేలప్పన్ నిశ్చయించారు. ప్రార్థన సమావేశానంతరం, సర్వోదయ కార్యకర్తలు, తదితరుల సమక్షంలో వీరి నిరాహారదీక్ష ప్రారంభించారు.

కేరళ న్యాయశాఖమంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ వీరిని సాయంత్రం కలుసుకొని ఒక అరగంటసేపు మాట్లాడారు.

ఈ ఉపవాస దీక్షకు ఉపక్రమించే ముందు ఒక ప్రకటనచేస్తూ, ఒక విద్యాచట్టంగానీ లేదా మరో భూసంస్కరణల బిల్లుగానీ అయినప్పటికీ, ప్రజలను పాశవికమైన దౌర్జన్యానికి దారితీయగూడదని శ్రీ కేలప్పన్ తెలిపారు. దేశంయొక్క సంస్కృతి, సంప్రదాయాలు అలాంటివన్నారు.

పథకాల తయారీకి కార్యాచరణ

బృందాల నియామకం

జులైలోగా నివేదికలు పూర్తి

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

హైదరాబాదు, మే 18: ఆంధ్రప్రదేశ్‌కు తృతీయ ప్రణాళిక ప్రమాణం రు 250 కోట్లనుండి రు 275 కోట్లవరకు ఉండవచ్చును. మొదటిప్రణాళిక వందకోట్లు, రెండవప్రణాళిక 175 కోట్లరూపాయలుగవుంది. తృతీయప్రణాళిక రెండవ ప్రణాళికపైన 50% ఎక్కువగ ఉండవచ్చుననే అంచనాతో రాష్ట్రప్రభుత్వం పథకరచనకు పూనుకుంటున్నారు.

వివిధరంగాలలో తృతీయ ప్రణాళికారచనకు రాష్ట్రప్రభుత్వం కార్యాచరణ బృందాలను ఏర్పాటుచేశారు. ఆర్థికవనరులు, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, వ్యవసాయం మొదలైనవానికి ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటుచేశారు. ఈ సంవత్సరం జులైనాటికి ఈ బృందాల నివేదికలు తయారుకాగలవని అనుకుంటున్నారు.

ఈ బృందాలలో ప్రభుత్వ కార్యదర్శులు, వివిధ శాఖాధిపతులు, సాంకేతిక నిపుణులు, సభ్యులుగా వున్నారు. ద్వితీయప్రణాళికకంటే ప్రభుత్వరంగం రెట్టింపు ఉండగలదనే భావంతో వీరు పని ప్రారంభించారు. ఆ ప్రాతిపదికపైన సాంకేతిక నిబంధనలు శిక్షణసాకల్యాల అభివృద్ధిగూర్చి వివరాలు సేకరిస్తున్నారు.

సార్వజనీన నిర్బంధ విద్యాబోధన పథకం తృతీయ ప్రణాళికలోగాని అమల్లోకి రాకపోయినప్పటికి ఉపాధ్యాయుల శిక్షణకు సంబంధించినంతవరకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నారు. తృతీయప్రణాళికద్వారా ఆ శిక్షణ కనీస అభివృద్ధిని, వివిధశాఖల అవసరాలను కోర్కెలను దృష్టిలోవుంచుకొని భారతప్రభుత్వంవారు ఇంకా వివిధ రంగాలకు ప్రాధాన్యక్రమమును నిర్ణయించవలసి వుంది. వ్యవసాయంలో వెనుకబడిన ప్రాంతాలను, పరిశ్రమల అభివృద్ధి ఆవశ్యకతను దృష్టిలోవుంచుకొని రాష్ట్రప్రభుత్వం ప్రణాళిక ముసాయిదాను రూపొందిస్తున్నారు.

ఒక్కుమ్మడిగా 16 గురికి మరణశిక్ష

జీవంగి ఖూనీనేరంలో తీర్పు

["ఆంధ్రపత్రిక" ప్రతినిధి]

హైదరాబాదు, మే 19: ఘటనా వ్యక్తిని చంపి తీరాలి' అని అంతా కలిసి ఆలోచించి కుట్రపన్నినట్లు బుజువైనప్పుడు, అందులోనూ ఆ హత్యా అతి ఘాతుకంగా జరిగినప్పుడు, ముద్దాయిలలో ప్రత్యేకించి ఎవరు ఈ వ్యక్తిని హత్య చేశారు? అన్న విషయం ఆలోచించనక్కర్లేదని హైదరాబాదుజిల్లా సెషన్సుజడ్జీ శ్రీ నందగిరి వెంకటరావు అభిప్రాయం. అందుకనే వక హత్యానేరానికి ఒక్కుమ్మడిగా 16 మందికి మరణశిక్ష విధించారు.

హత్యానేరాలకు ఇటువంటి శిక్ష విధించిన సంఘటన న్యాయశాస్త్ర చరిత్రలో ఇంతవరకు ఎక్కడా కన్పించలేదు. ఈ హత్యలు నిరుడు జులై 7 న జీవాంగి గ్రామంలో జరిగాయి.

మొత్తం 19 మందిని విచారణచేసి 16 మందికి మరణ శిక్ష విధిస్తూ తతిమా వారిని విడుదల చేశారు. విడుదలైన వారిలో ఆ గ్రామం పోలీసు పటేల్ బాలిరెడ్డి కూడా ఉన్నారు. ఉరిశిక్ష విధించబడ్డవారిలో శ్రీ సిరసాల రెడ్డి కూడా ఉన్నారు.

ముద్దాయిలంతా కలిసి కుట్రపన్ని లక్ష్మణప్ప, చంబూన్ రెడ్డి, సంగారెడ్డి ఇండ్లపై దాడిచేసి, వారు పారిపోతుంటే పొలాల దాకా తరిమి అక్కడ పట్టుకుని కర్రలతో మోది, బల్లెములతో పొడిచి, గొడ్డళ్ళితో నరికి దారుణంగా చంపివేశారని సేరారోపకుల కథనం. చనిపోయిన వారంతా ఆ గ్రామం దేశముఖుని చెన్నమ్మ బిడ్డలట. అసలు జరిగిన కథను సేరారోపకులు ఇలా వివరించారు.

"జూన్ 2 తేదీన ఎడ్లపండుగ సందర్భంలో తగాదాలు వచ్చాయి. తోరణం ఎవరు తెంపాలి? అని వాదించుకున్నారు. ఆచారంప్రకారం చెన్నమ్మగారి ఎడ్లపంతు ఆరోజు. కాని నిరసాల రెడ్డి గ్రామపోలీసు పటేలు మద్దతుతో తమ ఎడ్లనే తోలారుముందు. ఇది చెన్నమ్మకు ఆమె పిల్లలకు అవమానంగా తోచింది. వారం పదిరోజులయ్యాక చెన్నమ్మవర్గానికి చెందిన ఒకరు బాలిరెడ్డిని బహిరంగంగా చెప్పుచుకొట్టి అవమాన పరిచారు. గ్రామంలో కాపుకులస్థులందరికి ఇది కనంగా తోచింది. నిరసాలరెడ్డి, బాలిరెడ్డి, కూడా కలిశారు. ఊళ్ళోకి చాలామందిని తమవైపుకు త్రిప్పుకున్నారు. సమయంచూసి ఈ ఘోరం తెగానికి ఒడిగట్టారు."

హైదరాబాద్, మే 18: ఆంధ్రా పబ్లిక్ సర్వీసు కమిషన్ యూనానీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ పదవికి డాక్టరు యూసఫ్ హుస్సేన్ ఖాన్‌ను ఎన్నిక చేశారు. అల్లాగే ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ పదవికి డాక్టరు సి. కె. దివాకరంను ఎంచారు. వీరుభయులు ఆయా ఆస్పత్రుల సూపరింటెండెంటులుగ కూడా వ్యవహరిస్తారు.

సింహళ ప్రభుత్వంనుండి మార్క్సిస్టుల నిష్క్రమణ

మూడేళ్లుగావున్న మిశ్రమ మంత్రివర్గం విచ్ఛిత్తి

కొలంబో, మే 18: మార్క్సిస్టు విప్లవకారి సమసమాజ పక్షంవారు, సింహళ ప్రధానమంత్రి శ్రీ బండారనాయకే పక్షంతో తెగతెంపులు చేసుకుని బయిటికి వచ్చేశారు.

ఈ పార్టీ తరఫున మంత్రివర్గంలో ఉన్న ఇద్దరు మంత్రులు గుణవర్ధనే, విలియం డిసిల్వాలు రాజీనామా ఇచ్చారు.

ఇప్పటికి మూడు సంవత్సరాలనుంచీ ఈపార్టీ, శ్రీ బండారనాయకేపక్షంతో సహకరిస్తూ, శ్రీలంకలోని మిశ్రమప్రభుత్వంలోగూడా పాల్గొంటూ వచ్చింది. ఇప్పుడు మంత్రివర్గంలో శాఖలమార్పుల విషయమై తగాదావచ్చి, ఈ పార్టీ బయటికి వచ్చేసింది. పార్లమెంటులో ఈపార్టీ సభ్యులు రసరు మంది వున్నారు. అందులో ఇద్దరు-శ్రీ గుణవర్ధనే, శ్రీ డిసిల్వాలు మంత్రులు.

ఈ ఇద్దరు తమ మంత్రిపదవులకు కూడా రాజీనామాలు పెట్టి, సింహళం గవర్నరు జనరలు సర్ అలివర్ గుణతిలకేకు, రాజీనామా ఉత్తరాలను పంపించారు. ఆతర్వాతనే శ్రీ బండారనాయకే, ఈ విప్లవకారిపక్షం పంపిచిన శ్రీ ముఖాన్ని (మంత్రివర్గంలో మార్పులు చెయ్యడం మానుకోవాలని కోరుతూ పంపారు) తిరస్కరించారు.

తగాదా కారణాలు

శ్రీ బండారునాయకే సింహళంలో నెలకొల్పివున్న మిశ్రమమంత్రివర్గంలో శ్రీ ఫిలిప్ గుణవర్ధనే ఆహార,వ్యవసాయ శాఖల మంత్రిగాను, శ్రీ పి. హెచ్. విలియండిసిల్వా పరిశ్రమలు, మత్స్య శాఖలకుమంత్రులు గావుంటూవున్నారు. సింహళంలో బస్సు, రవాణాను, సముద్ర పురేవులను, పరిశ్రమలను జాతీయం చెయ్యడానికి వీరు బిల్లులు మొదలైనవి తయారుగూడా చేశారు. ఈ ఏర్పాటుకు అంగీకరించే, మొదట్లోవారు వీరు శ్రీ బండారునాయకే పార్టీతో చేతులు కలపడానికి ఒప్పుకున్నారు. అయితే బండారునాయకే పార్టీలోని మితవాదులకు ఇదంతా ఇష్టంలేదు. వీరు ప్రతి అడుగునా, గుణవర్ధనే ప్రభుత్వపు ప్రయత్నాలను ప్రతిఘటిస్తూ వచ్చినట్లు తెలుస్తున్నది. మొన్న ఏప్రిల్ లో కోఆపరేటివ్ బ్యాంకు బిల్లును తెద్దామని శ్రీ గోవర్ధనే ప్రయత్నించగా సహకారశాఖను, ప్రధాన మంత్రి శ్రీ బండారునాయకే ఆయన చేతుల్లోంచి తీసివేసుకోవడం జరిగింది. ఇప్పుడు శ్రీ గోవర్ధనే చేతుల్లోంచి, ఆహారశాఖను మార్కెటింగు కోఆపరేటివ్‌లను శ్రీ బండారనాయకే తీసివేసుకున్నారు. దీనివేసుకున్నారు. దీనితో శ్రీ బండారనాయకే పక్షం మధ్య, శ్రీ గుణవర్ధనే పక్షం మధ్య సంబంధం కాస్తా తెగిపోయింది.

ప్రధానమంత్రికి గుణవర్ధనే లేఖ

శ్రీ గుణవర్ధనే తన వ్యవహారాలను గురించి శ్రీ బండారనాయకేకు ఉత్తరం వ్రాసు మీపార్టీ తాలూకుమంత్రులు నన్ను సోషలిస్టుపథంలో దెన్నీ అమలుచేయనీయలేదు. ప్రతిదానికి అడ్డు పడుతూనే వచ్చారు అని వ్రాశారు. అంతేకాక జరిగిన మూడు సంవత్సరాలలోను పోలీసు, సైన్యం విదేశీ వ్యవహారాలశాఖలో మీ పరిపాలన నాకు ఎంతమాత్రం నచ్చలేదని గూడా మీకు తెలుసు అని విశదం చేశారు. పోలీసులో సైన్యంలో బంధు ప్రీతత్వము, విజ్ఞాంగశాఖలో అవినీతి అధికమై పోయినాయి. సైన్యంలో బ్రిటిషువారి దగ్గర శిక్షణ పొందిన ఉద్యోగులకే పెద్ద ఉద్యోగాలు ఇస్తూ, స్వతంత్రమైన లంకను కోరియత ఉద్యోగులను మీరు క్రిందుత్రోసివేస్తు వచ్చారు. అయినా నేను తలపెట్టుకున్న సోషలిస్టు కార్యక్రమాన్ని సాధ్యమైనంతవరకు అమలు పరచుకోడానికి నేను మీ ప్రభుత్వంలో వున్నాను. ఇప్పుడు ఆ కార్యక్రమం నిర్వహణకు మీరు అడ్డుతగులుతున్నారు. నేను తలపెట్టిన పనుల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరిగేది. ఆ మేలు వారికి జరుగకుండా మీరు చేస్తున్నారు." అని శ్రీ గుణవర్ధనే వ్రాశారు.

'పార్లమెంటును రద్దుచేసి ఎన్నికలు జరపాలి'

రాజీనామాఇచ్చిన తర్వాత పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఇక ఇప్పుడు సువోజన ఏక్ సాత్ పరమునా(పీపుల్సు యునైటెడ్ (ఫంటు) అంటూలేదనీ, అది రద్దయిపోయిందని, ఇప్పుడు అధికారంలోవున్న శ్రీలంకా ఫ్రీడం పార్టీ మాత్రమే (బండారనాయకే పక్షం) అని శ్రీ గుణవర్ధనే విశదం చేశారు. "ఇప్పుడు ఈ ప్రభుత్వం అభ్యుదయ కరమైన కార్యక్రమాలను అనుసరిస్తుందన్న నమ్మకం నాకులేదు. అందువల్ల పార్లమెంటును రద్దుచేసి, కొత్తఎన్నికల జరిపించడం మంచిది" అనిగూడా ఆయనవారారు.

చిన్నతరహా సహకార పరపతి సంఘాల అభివృద్ధికి కేంద్ర సహాయం

నిర్వహణఖర్చులో సగం భరించడానికి సమ్మతి: మెప్పో వెల్లడి

హైదరాబాదు, మే 19: "ప్రణాళికాకార్యక్రమం క్రింద నిరుద్యోగులకు ఏర్పాటుకాకుండా మిగిలిపోయిన 88 మందితోకూడా కలుపుకొని 188 పెద్దసైజు సంఘాలను స్థాపించవలసివుండగా 1958-59 లో 226 పెద్దసైజు సహకార సొసైటీలు రిజిస్ట్రేషన్ అనుమతించబడింది. దీనివల్ల పెద్దసైజు సంఘాలంటే ప్రజలలో గల వుత్సాహం వల్లడి అవుతుంది" అని సహకారశాఖ మంత్రి శ్రీ మొహిదీ నవాజ్ జంగ్ ఇవ్వాళ చెప్పారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆయన ఇంకా ఇల్లా అన్నారు: "ప్రభుత్వంవారు 1958-59 లో 176 పెద్దసైజు సంఘాలు, గ్రామీణ బ్యాంకుల వాటాధనం క్రింద 7 లక్షల 30 వేల రూపాయలవరకు చెల్లించారు. మూడేళ్ళ మీద సాలీనా 20 నుండి 25 వేల రూపాయలవరకు పరపతి వ్యాపారం చేట్టుటకు వీలుగా చిన్నసైజు సహకార పరపతి సంఘాలు కొన్నింటిని పటిష్టం చేయవలసిందిగ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రివర్గం వారు సూచించివున్నారు. వానికి నిర్వహణ ఖర్చులను సర్దుబాటు చేయవచ్చునికూడా చెప్పారు. ఈ కార్యక్రమానికి అయ్యే సాలీనాఖర్చులో సగం సహాయంగా ఇవ్వటానికికూడా అంగీకరించివున్నారు.

స్వతీయ పంచవర్ష ప్రణాళికక్రింద మిగిలిన ప్రణాళికా వ్యవధిలో రెండు వేల చిన్న పరపతి సంఘాలకు ఆర్థిక సహాయం ఏర్పాటుచేయ దలచారు.

1959 జనవరి 27 తేదీన ప్రభుత్వం రాష్ట్రంలోని 560 చిన్నసైజు సొసైటీలకు 1958-59 లో సొసైటీకి రు 150 ల చొప్పున సబ్సిడీ చెల్లించాలని వుత్తర్వు చేసివున్నారు, ఈ సబ్సిడీ మొదటి సంవత్సరం రు 150, రెండవ సంవత్సరం 100, మూడవసంవత్సరం 50 గ వుంటుంది. ఇదివరకు 1959-60 లో నయ్యిసంఘాలకు సబ్సిడీ చెల్లింపుకు ప్రభుత్వానికి ప్రతిపాదన చేసివున్నారు.'

సహకార పంచదార ఫాక్టరీలు

'1960-61 నాటికి వుత్పత్తిప్రారంభిమవటానికి వీలుగా చోడవరం అనుదాలవలసలలోని వ్యవసాయ పారిశ్రా

(2 వ పేజీ చూడుడు)

హైదరాబాదు పోలీసు కమీషనర్

కల్యాణరావు నియామకం

హైదరాబాదు, మే 18: అనంతపురం రేంజి పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరలుగా పనిచేసిన శ్రీ కల్యాణరావు నిన్న హైదరాబాదు పోలీసు కమిషనర్‌గా ఛార్జి తీసుకున్నారు. ఇంతవరకు కమిషనర్‌గ వుంటున్న శ్రీ ఎన్. విజయరంగం మద్రాసులో సెంట్రల్ ఇంటలిజెన్సు డిప్యూటీ డైరెక్టరుగా నియమితులైనారు.

ఆంధ్రప్రదేశ్‌లో సోషలిస్ట్, డెమోక్రటిక్ పార్టీల విలీనం

హైదరాబాదు, మే 19: రాష్ట్రంలో సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీల కలయికతో సోషలిస్టు డెమోక్రాటిక్ పార్టీ అనే పేరిట ఒక నూతన ప్రతిపక్షం రేపటినుంచి ఏర్పడబోతున్నది.

శాసనసభలో ఇదే ప్రధాన ప్రతిపక్షమవుతుంది. దీనిలో 42 మంది ఉంటారు ఇంతవరకు ప్రతిపక్షంగా ఉంటున్న కమ్యూనిస్టులు 37 గురు సభ్యులతో రెండవ ప్రతిపక్షంగా మారిపోతారు.

ఈపార్టీల విలీనాన్నిగురించి మూడు రోజులుగా చర్చలు సాగుతున్నాయి.

ప్రస్తుతానికి ప్రజాసోషలిస్టు పార్టీ నూతన పక్షంలో చేరకపోయినా శాసనసభలో కలసిమెలసి పనిచేయగలదని డెమోక్రాటిక్ పార్టీ ప్రతినిధి చెప్పారు. పి. ఎస్. పికి ఈ కూటిన పక్షానికి శాశ్వత సంబంధాన్ని గురించిన తుదినిర్ణయం, పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గాన్ని సంప్రదించిన మీదట జరుగుతుందన్నారు.

ఈ సంప్రదింపులలో పైమూడు పార్టీల అధ్యక్షులు శ్రీ గొతులబన్న (డెమోక్రటిక్) శ్రీ చక్రధరి (సోషలిస్టు) శ్రీ ఎస్. బి. గిరి (ప్రజాసోషలిస్టు) డెమోక్రటిక్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ యం. చెన్నారెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ వి. వి. రమణ శ్రీ పి. వి. జి. రాజు పాల్గొంటున్నారు.

పరేంద్రపురంలో దారుణ అగ్నిప్రమాదం

ఒకస్త్రీ, కొన్నిపశువులు, 400 ఇళ్లు, 8 గరిసెల ధాన్యం ఆహుతి

హైదరాబాదు, మే 18: రాజమండ్రి దగ్గరి నరేంద్రపురం గ్రామంలో మే 15 వ తారీఖున ఘోరమైన అగ్నిప్రమాదం సంభవించి ఒక స్త్రీ, కొన్ని పశువులు ఆహుతి అయిపోయినట్లు, ఎనిమిది గరిసెలతో సహా నాలుగు వందల ఇళ్లు దగ్ధమై పోయినట్లు ఇక్కడికి చేరిన వార్తలమీద తెలుస్తోంది.

తోడిపప్పు పగులుచేసే ఒక పూరి ఇంటి నుండి అగ్ని ప్రారంభమై వెంటనే ఊరంతా వ్యాపించినట్లు ఆ వర్తమానంలో వుంది. రాజమండ్రి నుండి అగ్నిమాపకయంత్రాలు వెళ్ళి మంటలను ఆర్పివేశాయి.

ఇక్కడికి అందిన సమాచారంద్వారా నిజామాబాదు సమీపంలోని ఈడపల్లి గ్రామం నిన్న మధ్యాహ్నం తగలబడిపోయినట్లు తెలియవచ్చింది. నిజామాబాదు నుండి అగ్నిమాపకయంత్రాలు వచ్చాయి. కాని మంటలు ఆర్పలేకగానే జరుగవలసిన హాని జరిగిపోయింది. గ్రామ సమీపంలో చెరువుగాని, నీరుగాని లేకపోవటం మరీ ప్రమాదించింది. సిబ్బంది ఎంతో శ్రమపడి ఈడపల్లి రైల్వే స్టేషన్ కగలపడిపోకుండా రక్షించుకోగలిగారు.

గంటల పంచాంగం

వికారినామ సం॥వైశాఖ శు॥త్రియోదశి
1959 సం॥ మే 20 బుధవారం
బు॥ త్రియోదశి రా 2-0 చిత్ర 17-50
వ్యా॥ం 22 47 ల 24-12 కు
శుద్ధ చతుర్దశి మే 21 గురువారం
గు॥ చతుర్దశి 22-17 స్వాతి 15-2
వ్యా॥ం 7-56 ల 9-20 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేయవి యొవరించిన
కరవర యుత్రియము తన మనంబున కగు దా
పొరులకు నవి పేయుకునికి
వరాయణము పరమదర్పవరమున కెల్లన్
(మహాభారతము)

వికారినామ సం॥వైశాఖ శు॥త్రియోదశి
బుధవారం

దాన్యవ్యాపారం

ప్రభుత్వం ధాన్యవ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించి దాదాపు ఆరు నెలలు కావస్తున్నది. ఈ నిర్ణయం జరిగిన నిండు నాలుగు నెలలకుగాని ధాన్యవ్యాపారపథక స్వరూపం, స్వభావం ఏవిధంగా వుంటుందో కేంద్రప్రభుత్వం ప్రకటించలేక పోయింది. పథకాన్ని తక్షణ లక్ష్యమనీ, అంతిమలక్ష్యమనీ రెండుభాగాలుగా విభజించడం, ఆ రెండు భాగాలలో మొదటి భాగం అమలుకు మాత్రమే ప్రస్తుతానికి ప్రభుత్వం శ్రద్ధ వహించదలచడం తెలిసినసంగతే. సహకార సంఘాల ద్వారా ధాన్య క్రయవిక్రయాలు జరగాలన్నది రెండవభాగానికి చెందిన కార్యక్రమం. రెండవ భాగం ఎప్పటికి అమలులోపెట్టదలచారో ఎవరికీ తెలియదు. మొదటిభాగం మాత్రం వెంటనే అమలుకావాలని కేంద్రప్రభుత్వం ఆదేశిస్తున్నది. ఇందుకు అనుగుణంగా కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మొన్న ఒక కొత్త తాఖీదు పంపించి పథకాచరణకు శీఘ్రమే ఉపక్రమించవలసిందని వివిధ రాష్ట్రప్రభుత్వాలనూ కోరింది. ఈకార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వాలు ఉపక్రమించడమంటే ధాన్యం టోకువ్యాపారస్థులకు లైసెన్సులు ఇవ్వడం వెంటనే పూర్తి చేయడమన్నమాట; అంతిమలక్ష్యం ఎప్పటికి అమలులోకి వచ్చినా, వివిధస్థాయిలలో సహకారసంఘాల స్థాపనకు కావలసిన ఏర్పాట్లు చేయడంకూడా ఇందులో కొంతవరకు భాగమే.

ధాన్యవ్యాపారం విషయంలో ప్రథమ ద్వితీయ దశలమధ్య పరివర్తనాన్ని ఏవిధమైన వడిదుడుకులు ఏర్పడకుండా అమిత సాఫీగా సాధించవలసివుంటుందని కేంద్రప్రభుత్వం ఈ కొత్త తాఖీదులో మరొకసారి స్పష్టపరిచింది. సంకల్పం మంచిదే; ఎంతవరకు అది సఫలీకృతమవుతుందన్నదే సందేహం. కొంతకాలంపాటు ధాన్యం టోకువ్యాపారానికి కేవలం లైసెన్సుదారుల మీదే ఆధారపడదలచినట్లు, ఆ అవసరంతీరిన మరుక్షణంలో వారిని త్రోసిరాజనదలచినట్లు ప్రభుత్వం ఇదివరకే స్పష్టపరిచివున్నది. ఈ విధంగా తలపెట్టిన తాత్కాలికమైన ఏర్పాటులో లైసెన్సుదారులుఎంతవరకు మనుగ్గుర్తిగా సహకరిస్తారో చెప్పలేము. ధాన్యవ్యాపార పథకం ప్రకటించినప్పుడే కేంద్రప్రభుత్వం ఈ విధమైన సందేహాన్ని సైతం వ్యక్తపరిచింది. ప్రభుత్వ అధికారులు చోబడి పనిచేయడానికి సుముఖులై ఎంతమంది వ్యాపారస్థులు లైసెన్సులు పొందుతున్నారో తెలియదు. అసలు ఈపథకంపట్ల రాష్ట్రప్రభుత్వాలలో కొన్ని అంత ఉత్సాహంగా లేనిమాట వాస్తవం. అయినప్పటికీ ఇది అమలు జరిగితీరాలని కేంద్రం పట్టుదల చూపుతున్నది.

దేశం మొత్తంమీద కోటీ ఇరవైలక్షల టన్నులవరకు ధాన్యసేకరణకు (గోధుమ బియ్యం కలిసి) వీలున్నదని కేంద్రప్రభుత్వ అంచనా. గతసాలుసరికి విశ్వప్రయత్నం చేస్తేనేగాని 50 లక్షల టన్నులు సేకరించలేకపోయినారు; ఈ ఏడాదికి కనీసం కోటి టన్నులైనా సేకరించాలని నిర్ణయించుకున్నారు. పూర్తిగా టోకు వ్యాపారస్థులపై ఆధారపడి ఇంతధాన్యాన్ని ప్రభుత్వం సేకరించడం అసాధ్యంగానే కనుపిస్తుంది. ఇంతేగాక, కేంద్రప్రభుత్వం టోకుధర విషయం మాత్రమే ఆలోచిస్తున్నది; చిల్లరధరల జోలికి పోదలచలేదు.టోకుధరనుకంట్రోలుచేస్తే చిల్లరధర దానంతటదే అదుపులోకి వస్తుందనుకోవడం భ్రమ. వినియోగదారులకు సంబంధించి సంతవరకు చిల్లరధరలనుకూడా అదుపులో పెట్టినప్పుడే ఏ ఆహార విధానమైనా జయప్రదమయ్యే అవకాశం వుంటుంది.

సహకార సంఘాలకు కేంద్ర సహాయం

(1 వ పేజీ తరువాలు)

మిక సంఘాలకు కావలసిన యంత్రపరికరాల సరఫరాకు కేంద్రఆహార వ్యవసాయమంత్రిత్వం ప్రాధాన్యం ఇచ్చారు. 1959 మార్చితో సహకార సంస్థల రిజిస్ట్రారు, యీ ఫ్యాక్టరీల ప్రతినిధులు న్యూఢిల్లీలో జరిగిన రాయబారసంఘం సమావేశంలో పాల్గొని ఈ సహకార పంచదారఫ్యాక్టరీలకు కావలసినయంత్రపరికరాలధరలు, ఇతరవివరాలను చర్చించారు. ఈ రాయబార సంఘం పై రెండు ఫాక్టరీల ప్రతినిధులు కె. సి. పి. లిమిటెడ్ (మద్రాసు) ప్రతినిధి, భారతప్రభుత్వంవారి పంచదార, వనస్పతి విభాగంతాలూకు ఇంజినీరులతో ఒక చిన్న సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంఘం బొంబాయిలోని మూడు చక్కెరఫాక్టరీల స్వరూప స్వభావాలను పరిశీలించినవేదిక సమర్పించిన తరువాతి రాయబారాల సంఘం వారు తుదినిర్ణయం చేస్తారు. చోడవరం ఆముదాలవలసలోని ఫాక్టరీలలో 1960-61 నాటికు తరుణానికి వుత్పత్తి ప్రారంభంకావాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేస్తున్నారు.

తక్కువఆదాయవర్గాలకు గృహవసతి

"జీవిత భీమా సంస్థ ప్రభుత్వ గృహ నిర్మాణ పథకములకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రెండు కోట్ల రూపాయలు అప్పుగా ఇవ్వటానికి అంగీకరించారు" అని శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ అన్నారు.

ఈ సందర్భంలోవారు ఇంకా ఇట్లా చెప్పారు: "ఈ మొత్తంనుండి రు. 25 లక్షలు ఇంతవరకు చేతికి అందాయి. త్వరలో మరో పదిలక్షలు రాబోతున్నాయి. ఇంతవరకు అందిన మొత్తంలో నాలవ వంతును రు. 500 లకు తక్కువదీతం పొందే ప్రభుత్వ ఉద్యోగులకు అద్దె ఇచ్చే నిమిత్తం ఇళ్ళ నిర్మాణమునకు వినియోగిస్తారు. మిగిలిన ముత్తాన్ని గృహనిర్మాణ సహకారాలద్వారా ముఖ్యరకం ఆదాయవర్గాల నిమిత్తం గృహ నిర్మాణమునకు వినియోగిస్తారు. ఈ నిర్మాణాలు రెండు సంవత్సరాలమీద జరుగుతాయి".

"సహకార గృహనిర్మాణ సంఘాల ద్వారా అమలుజరిగే తక్కువ ఆదాయవర్గ గృహనిర్మాణమునకుగాను ఆంధ్రప్రదేశానికి 1958-59 లో రు 24 లక్షలు ఏర్పాటు అయింది. 1959మార్చి నెలలో 4 లక్షల 58 వేలకు అప్పులు మంజూరు చేశారు. 1958-59 లో పాత సంవత్సరాలనుండి ఈ తారు వచ్చిన మొత్తాలతో కలుపుకొని మొత్తం 44 లక్షల 80 వేల రూపాయల అప్పులుమంజూరు చేశారు. ఈ నెలలో 6 లక్షల 70 వేలు తీసుకున్నారు. ఆర్థిక సంవత్సరం ప్రారంభంనుండి పూర్తి అయ్యేవరకు రు 24 లక్షలు ఖర్చు అయింది. యీ నెలలో 124 ఇళ్ళ నిర్మాణం పూర్తి అయింది. మార్చి ఆఖరుకు 862 ఇళ్ళు పూర్తి అయ్యాయి. కేటాయింపులోజాబితాకి 401 ఇళ్ళ నిర్మాణం వివిధదశల్లో వుంది.

తెలంగాణా ప్రాంతానికి రు 19 లక్షలు ఏర్పాటుచేసి ప్రభుత్వంవారు రు 18 లక్షల 78 వేలు విడుదలచేశారు.

ముగ్గురితోనే ఒరిస్సాకు నూతన మంత్రివర్గం

డా. మహతాబ్ ముఖ్యమంత్రి: పరిషత్ మంత్రిగా సింగ్‌దేవ్

భువనేశ్వర్, మే 11: ఒరిస్సాలో ఏర్పాటుకానున్న కాంగ్రెస్ - గణతంత్ర పరిషత్తుల మిశ్రమ మంత్రివర్గంలో తమతోపాటు ముగ్గురుమంత్రులు ఉంటారని, ఒరిస్సా ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణమహతాబ్, నేటి సాయంత్రం పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

ఈ మంత్రివర్గంలో తాను ముఖ్యమంత్రిగా ఉంటాననీ మిగతా ఇద్దరిలో ఒకరు గణతంత్రపరిషత్తుకు, ఇంకొకరు కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం వహిస్తారనీగూడా వీరు తెలియజేశారు.

నూతన మంత్రివర్గంలో యీ మిగతా యిద్దరూ ఎవరెవరైంది, డాక్టర్ మహతాబ్ బయటపెట్టలేదు. అయితే పరిషత్తు ప్రతినిధిగా, రాష్ట్ర శాసనసభలో గణతంత్ర పరిషత్తు పార్టీ నాయకుడు శ్రీ ఆర్. యన్. సింగ్ దేవ్, కాంగ్రెస్ ప్రతినిధిగా ప్రస్తుత ఒరిస్సా అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ రాధానాథ్ రాథ్‌లు ఉండటం సంభవమని అభిజ్ఞ వర్గాలవారు తెలియజేశారు.

ముందు ముందు, కాంగ్రెస్, గణతంత్ర పరిషత్తులనుంచి ముగ్గురేసి మొప్పున మొత్తం ఆరుగురు పార్లమెంటరీ కార్యదర్శులను నియమించాలని యిప్పుడు తాత్కాలికంగా నిర్ణయించటమైందని ముఖ్యమంత్రి చెప్పారు.

గణతంత్ర పరిషత్తు పార్లమెంటరీ బోర్డు అధ్యక్షుడు శ్రీ సురేంద్ర మహంతి, యింతకుముందు పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, మిశ్రమ ప్రభుత్వం, మే 22 నకటకో ప్రమాణస్వీకారం చేస్తుందనీ, అందులో మొత్తం ముగ్గురు మంత్రులుంటారనీ తెలియజేశారు. ముఖ్యమంత్రిగా డాక్టర్ మహతాబే ఉంటారని వీరు ధృవపరిచారు.

ఈ మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేస్తే, దేశంలో యింతకంటే చిన్న మంత్రివర్గం మరొకటి ఉండదు. ప్రస్తుతం ఒరిస్సా మంత్రివర్గంలో పదిమంది మంత్రులు, నలుగురు ఉపమంత్రులు ఉన్నారు.

ఒరిస్సాలో కాంగ్రెస్, పరిషత్తుల మిశ్రమ ప్రభుత్వ ప్రయోగం విజయవంతం అయ్యేటట్లు, ప్రజలు తమ సహాయ సహకారాలను యిస్తారని ఆశిస్తున్నట్లు, గణతంత్ర పరిషత్తు పార్లమెంటరీబోర్డు నేడొక ప్రకటనచేసింది. రెండురోజులుగా జరుగుతున్న యీ బోర్డు సమావేశం నేటితో ముగిసింది.

మే 22 న ప్రమాణ స్వీకారం

భువనేశ్వర్, మే 19: కాంగ్రెస్, గణతంత్ర పరిషత్తుల మిశ్రమ మంత్రివర్గం, మే 22 శుక్రవారం ఉదయం పదిగంటలకు, రాజభవన్ వద్ద ప్రమాణస్వీకారం చేస్తుందని, ఒరిస్సా ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మహతాబ్ నేడు వెల్లడించారు.

ఇంకా కొద్దినిముషాలకు ప్రమాణస్వీకారం జరుగుతుందనగా, తమ కాంగ్రెస్ మంత్రివర్గం రాజీనామాను సమర్పిస్తానని వీరు తెలియజేశారు.

డాక్టర్ మహతాబ్, గతరాత్రి, పూరీజిల్లా, బరిస్సాగవర్నర్ శ్రీ సుక్తాంకర్‌తో సంప్రతించి వచ్చారు.

టిబెట్ శరణార్థులకు సహాయం

మద్రాసులో ప్రాంతీయ సంఘం ఏర్పాటు

మద్రాసు, మే 18: భారతదేశంలోని టిబెట్ శరణార్థులకు సహాయం చేసే నిమిత్తం నేటి సాయంత్రంజరిగిన ప్రముఖుల సమావేశంలో 16 మంది సభ్యులతో ఒక ప్రాంతీయ సంఘము ఏర్పడింది. దీనికి డా॥ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ అధ్యక్షుడుగా వుంటారు.

కేంద్ర సంఘం అధ్యక్షుడు ఆచార్య జె. బి. కృపలాని సమావేశంలో సంఘ లక్ష్యాలను వివరించారు. శ్రీకృపలానీ తెపు సాయంత్రం బయలుదేరి కలకత్తా మీదుగా శనివారం ఉదయం పదకొండు గంటలకు మద్రాసు చేరుకున్నారు. అక్కడ కూడా ఇట్లాగే ఒక సహాయ సంఘమును ఏర్పరుస్తారు.

సంఘ సభ్యులు: శ్రీ యు తులు యం. ఎ. ముత్తయ్య చెట్టియార్, లాల్బహదూర్, హెచ్. సి. కొఠారి, బి. నాగిరెడ్డి, ఎస్. ఎస్. వాసన్, పి. ఆర్. రామకృష్ణన్, యన్. యం. ఆర్. సుబ్బరామన్, వి. ఎస్. త్యాగరాజ మొదలియార్, హజారీప్రసాద్, ఎస్. సి. సి. అంథోనిపిళ్ళై, కె. శ్రీనివాసన్, కె. వి. శ్రీనివాసన్, ఎ. యం. యం. మురుగప్ప చెట్టియార్, ఎస్. నారాయణస్వామి, యం. ఎ. చిదంబరం, శ్రీమతి గుర్మీత్ కౌర్ అరుండేల్.

దక్షిణ భారత వాణిజ్యసంఘపు అధ్యక్షులు శ్రీ కె. వి. శ్రీనివాసన్ ఈ సంఘానికి కార్యదర్శిగ హజారీప్రసాద్ కోశాధికారిగ వుంటారు.

మధుర మిల్లుల మూసివేత

కార్మికుల సమ్మె ఫలితంగా

మధుర, మే 18: కార్మికులు పనిమాని కేటాయించిన పనిచేయటానికి నిరాకరించి నందున మధుర, ట్యూటికోరన్ మిల్లుల్లో వుత్పత్తి కొనసాగించటం అసాధ్యమై పోయిందనీ అందువలన మిల్లులను మూసివేయవలసి వచ్చినట్లు మధురమిల్లు యజమానులు ఇవ్వాళ సాయంత్రం ఒక ప్రకటన చేశారు.

నూతనపని ప్రమాణాలను అమలుజరిపితే తమ యూనియన్‌కు చెందిన కార్మికులు సమ్మె చేయగలరని అఖిల భారత ట్రేడు యూనియన్ కాంగ్రెసు ప్రకటించింది. జాతీయ కార్మిక కాంగ్రెసు తమ కార్మికులను పనిలోకి వెళ్ళి అదనపు పనినిమాత్రం నిరాకరించవలసిందిగ సూచించారు. అంబ సముద్రం మిల్లుల్లోకూడా పని నిలిచిపోయింది.

ఆలమండ సమీపాన గూడ్సుబండి బోల్తా

హైదరాబాదు, మే 19: రాయచూర్ నుండి విశాఖపట్నం రేవుకు వెడుతున్న గుడ్సుబండి మే 11 తేదీరాత్రి కోయకొండ, ఆలమండస్టేషనుల మధ్య ఒక ఖాళీవాగనుతో ఢీకొన్నది. తత్ఫలితంగా ఇంజను, దానికి వెనుకవున్న పదివాగనులు పట్టాల్లో ఇరుక్కుని పోయినాయి. డ్రైవరుకు స్వల్పంగా గాయాలు తగిలాయి. ఆలమండ స్టేషను నుండి కోరుకొండస్టేషనుగా వాగనును మనుష్యులు తోసుకువెడుతున్న సమయంలో గుడ్సుబండీకి తగిలి ఈ ప్రమాదం సంభవించింది.

గోపాలపురంలో అగ్నిప్రమాదం

రూ 30000 లు నష్టం

ముంగండ, మే 18: కొత్తపేట తాలూకా గోపాలపురంలో ఈ నెల 13 తేదీ మధ్యాహ్నం సంభవించిన అగ్నిప్రమాదంలో 95 ఇళ్ళు దగ్ధమయాయి. రు 30,000 ల ఆస్తినష్టం సంభవించింది. గత నెల 16 తే గోపాలపురంలోనే 20 ఇళ్ళు పరశురామ ప్రీతి అయినవన్న సంగతి పాఠకులకు విదితమే. ఈసారి ఒక ఇంటిలోని నిప్పు నెలను ఎసరుట వలన ప్రమాదం జరిగిందన్నారు. అమలాపురంలోని అగ్నిప్రమాదనివారణ దళం ఆగ్రామానికి వెళ్ళి మంటలను ఆర్పివేశారు.

బర్మా బియ్యం దిగుమతి

ఈయేడు 3.5 లక్షల టన్నులు కొనుగోలు

కలకత్తా, మే 18: మనం ఈ యేడాది బర్మానుంచి 3,50,000 టన్నుల బియ్యం కొంటున్నట్లు, ఈ విషయమై బర్మాప్రభుత్వంతో సంప్రతింపులు జరిపివచ్చిన ప్రభుత్వ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ సి. ఎ. కె. రామకృష్ణన్ తెలిపారు.

నిరుడు ఆ దేశంనుంచి కొన్న బియ్యంలో 150 వేల టన్నులు ఇంకా రావలసి వున్నాయట.

హైదరాబాదు, మే 15: ప్లానింగ్, అభివృద్ధి శాఖవారు ప్రజాస్వామ్యవికేంద్రీకరణపూర్వక నిర్వహణ సన్నాహాలకోసం పశ్చిమ జర్మనీ విదేశాంగమంత్రి శ్రీ బ్రెంటానోతో నేను పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తెలియజేశారు.)

బెర్లిన్ సమస్య

విడి ఒప్పందం తమకు నచ్చదని

పాశ్చాత్యుల ప్రకటన

జనీవా, మే 18: జర్మన్ ఏకీకరణ సమస్యలనుంచి, ఇంకా ఇతర సమస్యలనునుంచి బెర్లిన్ సమస్యను విడదీయడం తమ పద్ధతికాదని పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులు నేడు స్పష్టంగా ప్రకటించారు.

బెర్లిన్ సమస్యను విడదీసి ఆలోచిస్తారంటూ పత్రికలలో వస్తున్న వార్తలను ఖండించడానికిగాను వీరు యీ సమష్టి ప్రకటనను జారీ చేశారు.

జర్మన్ సమస్యలను గురించి తాత్కాలిక ఒప్పందం ఒకటి చేసుకోడానికి అమెరికా సిద్ధంగా వున్నదని, అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం విఫలం అవడంకన్నా, బెర్లిన్‌ను గురించి ఒప్పందం కుదుర్చుకోవడం మంచిదని భావిస్తున్నదని ఒకానొక అమెరికా అధికారి అని వున్నందువల్ల ఈ రకమైన వదంతులు ప్రచారంలోకి వచ్చాయి. వాటినే పాశ్చాత్య దేశాల ప్రధాన ప్రతినిధులు నేటి ఈ సమష్టి ప్రకటనలో ఖండించారు.

ఈ ప్రకటన వెలువడిన అనంతరం కొద్ది సేపటిలో, అగ్రరాజ్య విదేశాంగ మంత్రులసభ తిరిగి ప్రారంభమైంది. ఇంగులో రష్యా విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికో తమప్రభుత్వం జర్మన్ ఏకీకరణాన్ని గురించి ఆలోచించడానికి సిద్ధంగా లేదని, అయితే పాశ్చాత్య రాజ్యాలు చేసిన ప్రతిపాదనలో కొన్ని అంశాలనుగూర్చి మాట్లాడడానికి సిద్ధంగా వున్నదని తెలియజేశారు. "పశ్చిమ రాజ్యాలు తమ ఈ పథకాన్ని జర్మన్ సమస్యల పరిష్కారంకోసం పెట్టారంటే లేక ప్రతిష్టంభనకోసం ప్రతిపాదించారా?" అని ప్రశ్నించారు. జర్మనీ ఏకీకరణం అనంతరం శాంతి సంధి కుదుర్చుకోవాలనడం, ఈ సమస్యల పరిష్కారం కొనక్కరలేదనడంగానే వుంటుంది అన్నారు శ్రీ గ్రోమికో.

రష్యాపథకం: హెర్టర్ విమర్శ

రష్యా ప్రతిపాదించిన జర్మన్‌శాంతి సంధిని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ హెర్టర్ విమర్శించారు. ఇందులో భిన్నత్వంలోతగాదాలు,సంఘర్షణలు తెచ్చే అంశాలు బీజరూపంలో చాలా వున్నాయి అన్నారు. అందుచేతనే అమెరికా రష్యా వారి శాంతి సంధిముసాయిదాను తిరస్కరించింది అని చెప్పారు.

(పోతే ఈ సభలో జర్మన్ శాంతి సంధిని గురించి పశ్చిమరాజ్యాలు కొన్ని ప్రతిపాదనలు చేయబోతున్నట్లు పశ్చిమ జర్మనీ విదేశాంగమంత్రి శ్రీ బ్రెంటానో నేను పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తెలియజేశారు.)

అభివృద్ధి కార్యక్రమాలలో వివిధ పార్టీల సహకారం

అన్నిస్థాయిలలోనూ అవసరమని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ సలహా

న్యూఢిల్లీ, మే 18: జాతీయ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలలో వివిధ రాజకీయపార్టీలమధ్య సహకారానికి పూర్తి అవకాశాలు అవసరమని ప్రధాని శ్రీ నెహ్రూ నొక్కి చెప్పారు.

ఈ సహకారం అనేది కేవలంఒక్క అగ్రస్థాయిలో వుండటం చాలదని, ప్రజాసహకారానికి సంబంధించిన జాతీయ సలహాసంఘ చతుర్థసమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ ప్రధానమంత్రి స్పష్టంగా చెప్పారు. "పార్లమెంటులోను, ప్రభుత్వ స్థాయిలోనూ సహకారం వుండవలసిందే. దానిని ప్రోత్సహించటానికి మేము యత్నిస్తున్నాము. అయితే క్రిందిస్థాయిలలో గూడా సహకారంకావాలి" అని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

గ్రామాల్లో పార్టీ రాజకీయాలు తీసుకొనిరాకుండా సహకారాన్ని సాధించాలనీ, అసలు యీ ప్రజాసహకారం విషయంలో కరాఖండీగా కొనుకుండా చిలుసునుబట్టి వ్యవహరించాలనీ వీరు సూచించారు.

ప్రణాళికను గురించి జరిగిన చర్చలు, ఆలోచనలు, చిర్జవిర్జినలు-వీటి అన్నిటి ఫలితంగా ప్రజల మనస్సుల్లో, ఆందోళన, ఆశే గాలు గూడుకట్టుకుని పోయాయి. ప్రజాసహకారం అనేది, సంవర్ధ ప్రణాళికనుంచి జనిస్తుంది. ఈ అంశంపై ఎంతో చర్చ నడిచింది. అనేక నివేదికలు తయారైనాయి.

ప్రణాళికా కార్యక్రమాలపై ఎంతో విమర్శగూడా వచ్చింది. అయితే యీ విమర్శ ఒక నిర్మాణాత్మకమైన పంథాలో జరగాలి. 'ఈ పని అట్లా కాగు. ఇట్లా చేయాలి' అనే పద్ధతిలో యీ విమర్శ జరగాలి. గ్రామాల్లో సహకార సంఘాలు జయప్రదం కావని గ్రామీణ పరపతి సర్వేవారు చెప్తారంటే, దానికి కారణం-గ్రామీణులకు తగినంత శిక్షణ యివ్వకపోవటమే. ఇంకా గ్రామంలో అనేకమురాలు ఉన్నాయి. ఈ సమస్యలను అంతటికీ, అరొక ఆచరణయోగ్యమైన విధానంగా ఉంటుందనటం సమంజసం కాదు.

జాతీయ సలహాసంఘం, క్రిందటి సమావేశంలో నియమించిన మూడు ఉపసంఘాల నివేదికలను పరిశీలించింది. ప్రణాళికకు ప్రజాసహకారం లభించేలాగ ఏ విధంగా యీ ఉపసంఘాలు సూచించవలసి ఉంది. ఇంకా పంచాయతీలు, సహకార సంఘాల్లాంటి విచ్ఛిన్న ప్రజాసంస్థలను పటిష్టం చేయటానికి ఎలాంటి చర్యలు తీసుకోవలసిందీగూడా యీ సంఘాలు సిఫార్సు చేయవలసిఉంది. ఆహారోత్పత్తికి యింకా ఎక్కువగా ప్రజాసహకారాన్ని సాధించేందుకు సర్దుమైన ప్రతిపాదనలను కూడా రూపొందించవలసిఉంది" అని ప్రధాన మంత్రి తెలియజేశారు.

ఈ సమావేశానికి కేంద్ర ప్రణాళిక శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షత వహించారు.

ఆహారధాన్యాల టోకు వర్తకం

అమలు జరపాల్సిన తీరు

రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, మే 18: ధాన్య వ్యాపారం ప్రభుత్వ అదుపు ఆజ్ఞకు లోబడి జరిగేటందుకుగాను తీర్మానం చేసిన తాత్కాలిక పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు పంపింది.

పోనుపోను ఈ వ్యాపారం సహకార సంఘాల ద్వారా జరిగేటట్లు చేయాలన్న లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు జరపాలనీ, మొత్తంమీద దేశంఆంతటా ఒక్కపద్ధతి అమలులో వుంటేనే ఈ పథకం ప్రధాన లక్ష్యాలు నెరవేరగలవు కనుక ఏరాష్ట్ర ప్రభుత్వమైనా ఇందులో ఏదైనా ముఖ్యమైన మార్పు చేయగోరేటట్లయితే తనతో సంప్రదించాలనీ కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు వ్రాసింది.

ధాన్య వ్యాపారం ప్రస్తుతం జరుగుతున్న పద్ధతిపోయి, సహకార సంఘాల ద్వారా జరిగే పద్ధతి వచ్చేలోగా, సరఫరా, పంపిణీలు అస్తవ్యస్తం కాకుండానూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనా యంత్రాంగంపై మితిమీరని బరువు పడకుండానూ, మార్పు సులభతరంగా జరిగేటట్లు చేయటానికి ఈ పథకం వుద్దేశించబడిందని కేంద్రం తెలియజేసింది.

టోకు వ్యాపారులకు లైసెన్సులు

ఈ పథకంలో తొలి అంశం టోకు వ్యాపారస్థులకు లైసెన్సులు యిచ్చే పద్ధతి ప్రవేశపెట్టటం. సక్రమంగా అమలుజరిగితే యీ పద్ధతివల్ల, వాస్తవంగా వ్యాపారస్థులుకాని, దళారులు రంగంలో దిగి ధరలు పెరిగేటట్లు తరిగేటట్లుచేయగల అవకాశం అరికట్టబడుతుంది. లైసెన్సులేనివారెవ్వరూ టోకువ్యాపారస్థులుగా వ్యవహరించకుండా ఒకకంట కనిపెట్టివుండటం అవసరం. ఈ లైసెన్సు పద్ధతి ఒకలక్ష్యం సాధించటానికి సాధనంకనుక న్యాయంగా వ్యాపారం చేసుకునేవారెవ్వరూ దీనిని గురించి భయపడవలసిన అవసరం లేదు.

అయితే లైసెన్సు పొందినవారెవ్వరూ, ఏరకపు బయటపెట్టకుండా గానీ, ధరలూ, రవాణా సందర్భంలో కంట్రోలు ఉత్తరువులకు భిన్నంగాచేసిగానీ వ్యాపారసరళిని మార్చటానికి వీలు లేకుండా చేయాలి. ఇందునిమిత్తం వ్యాపారస్థులు ప్రతి కొన్నేసిసెలలకీ క్రమంతప్పకుండా తమవద్దగల నిల్వల వివరాలు తెలుపవలసి వుంటేటట్లు చేయటమేకాక, వారివద్ద నిల్వలు, వారి లెక్కలు, వారు పంపే వివరాల ప్రకారం వున్నాయో లేదో అప్పుడప్పుడు తనిఖీ చేసే ఏర్పాటు కూడా చేయాలి. ఏదైనా కుయుక్తి కనుగొనబడినప్పుడు మళ్ళీ అటువంటిది చేయటానికి భయపడే విధంగా చర్య తీసుకోవటం వాంఛనీయం. అవసరమైతే అటువంటి పనులుచేసే వ్యక్తులకు ఈ వ్యాపారంలో స్థానంలేకుండా పోయేటట్లు వారి లైసెన్సులను రద్దుచేసి వేయాలి.

చవకడిపోల ద్వారా పంపిణీ

చవకడిపోలద్వారా సబ్సిడీ ధరలకు ధాన్యాదులను విక్రయించేనిమిత్తం, లైసెన్సులు పొందిన వారివద్ద గల సరుకులో కొంతను ప్రభుత్వం తీసుకోవటానికి ఈ పథకంలో వీలు కలిగించబడింది. లైసెన్సుపొందిన వారు. వారివద్ద కొనే చిల్లర వ్యాపారస్థులు ఎక్కువ ధరలకు అమ్మే అవకాశం లేకుండా చేసే టందుకు ప్రభుత్వం తగినంత సరుకు తీసుకోవటానికి ఈ వీలుకలించబడింది.

ధరల నిర్ణయం

ఈపథకం ప్రకారం ప్రతిరాష్ట్రం లోనూ దేశమంతటానూటోకుధరలుప్రభుత్వం చే నిర్ణయించ బడతాయి. ఈధరలే అమలులోవుండేటట్లు అన్నిజాగ్రత్తలు తీసుకోవాలి అయితే మిగులు ప్రాంతాలనుంచి తరుగు ప్రాంతాలకు ధాన్యం రవాణాకు అవరోధం కలగకుండా ఆయా ప్రాంతాలకు ధరలు నిర్ణయించాలి. ఈవ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టటంలో ప్రధానోద్దేశం దేశమంతటనూ, ప్రత్యేకించి తరుగు ప్రాంతాలలోనూ ధరలను స్థిరీకరించటమే కనుక ప్రతిరాష్ట్రంలోనూ వుండే మొత్తం ప్రాంతానికి టోకుధరలు నిర్ణయించటం అగత్యం. ఒకటి రెండు రాష్ట్రాలలప్పితే మిగతాచోట్లబియ్యం, వస్త్ర టోకుధరలే కంట్రోలు ధరలుగా ప్రకటించబడినాయి. ఇప్పటికంట్రోలు ఆర్డర్లు రాష్ట్రం అంతటికీ వర్తించని చోట్లకు తగు ఉత్తరువులు చేయటానికి కేంద్రప్రభుత్వం సలహాలు కోరింది.

ధాన్యం ఉత్పత్తిదారులకు తగు ప్రతిఫలం ముట్టేటట్లు చూడటం కూడా యీ పథకం ముఖ్యోద్దేశాలలో ఒకటి. ఇందుకు ఉత్పత్తిదారు అమ్మే ధాన్యానికి కనీస ధర నిర్ణయించాలి. ఈ కనీస ధర అతనికి వ్యాపారస్థుని నుంచి రానిపక్షంలో,ప్రభుత్వమే అతనికి అధర ముట్టజెప్పి ధాన్యం కొనే వీలు వుండాలి. కొన్ని రాష్ట్రాలలో ఇది జయప్రదమైంది. మిగతా రాష్ట్రాలలోకూడా ఈ ఏర్పాటు జరగాలి.

వస్తుతానికి బియ్యం, గోధుమల వ్యాపారం మాత్రమే ప్రభుత్వం చేయాలని అనుకొన్నప్పటికీ ఏ రాష్ట్రప్రభుత్వమైనా ఆ రాష్ట్రానికి అవసరమైన మరేదైనా ధాన్యాన్ని కొనదలిచేటట్లయితే అందుకు అభ్యంతరం ఏమీలేదు.

అంతేకాదు, ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా తమ రాష్ట్రంలో కొన్నిచోట్ల ఈవ్యాపారాన్ని పూర్తిగా తానే నిర్వహించటం, సాధ్యమనీ, వాంఛనీయమనీ భావించితే ఆ ప్రకారంకూడా చేయవచ్చు. అంటే టోకు వ్యాపారం చిల్లర వ్యాపారం సమస్తం ప్రభుత్వమే నిర్వహించవచ్చు. అయితే ఇందుకు సవివరమైన ఒక పథకం తయారుచేసి, భారత ప్రభుత్వ పరిశీలనకు పంపాలి.

పోతే, సహకార సంఘాలద్వారా ఈ వ్యాపారంసాగే లక్ష్యానికి దారి తీసేటట్టు రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాల స్థాపనను ప్రోత్సహించాలి. ఇటువంటి సంఘాలు ఎన్ని ఏర్పడిందీ అవి ఏయే ధాన్యాలను ఎంత క్రయంచేసేదీ, విక్రయించిందీ మూడేసినెలకొకసారి భారత ప్రభుత్వానికి తెలుపుతూ వుండాలి.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక వ్యవహారం

ఆంధ్ర హైకోర్టులో మరో రిట్ దాఖలు

హైదరాబాదు, మే 19: ఏప్రిల్ 22 న కృష్ణాజిల్లా మేజస్ట్రేట్ వద్ద, విజయవాడలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్

ఆయిల్ మిలు & రిఫైనరి

అమ్మకము

హైదరాబాద్‌నకు సుమారు 50 మైళ్ళ దూరములో సెంట్రల్ రైల్వే, మీటర్ గేజ్‌మీద జడ్‌చర్లలో రైల్వేస్టేషన్‌కు అతి సమీపములో సుమారు 5 యకరముల స్థలముపైని, ఆఫీసు బిల్డింగులు, సిబ్బంది వసతి గృహములు, గోడౌనులు వగైరాలతో రోజు 1టికి 35 టన్నుల ఆముదము మరియు లేక పెరుశెనగనూనె విత్తుల ఆడగల చక్కని ఆయిల్ మిల్లు మరియు రిఫైనరీ, క్రయమునకు లభించును. ఇది వనస్పతి లేక సాల్వెంట్ ఎక్‌స్ట్రాక్షన్ ప్లాంటుగా సులభంగా మార్చుకొనవచ్చును.

